స్ఫూర్తి ప్రదాత.. కొండా లక్ష్మణ్ బాపూజీ

• కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



సూర్యాపేటలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తిరుమలగిరి : చిత్రపటానికి పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ అనసూయ

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన ప్రజాసేవ పారాయణుడు, స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ చరిత్ర, స్వరాష్ట్రం కోసం జరిగిన పోరాటాలు, ప్రాణాలర్పించిన త్యాగధనుల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనసూర్య, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి లత, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పద్మారావు, సూర్యాపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, వివిధ సంఘాల నాయకులు చలమల్ల నర్సింహ, వసంత సత్యనారాయణ, తప్పట్ల శ్రీరాములు, సముద్రాల రాంబాబు, గోగుల రమేష్, గండూరి రమేష్, పాశం అనంతరావు, తల్లమల్ల హస్సేన్, బెల్లంకొండ రాంమూర్తి, దున్న శ్యామ్, బట్టు గోపి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్యాపేట : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ అని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పూలే విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి బీసీ నాయకుడు పెద్దిరెడ్డి రాజా, బీసీసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి చల్లమల్ల నర్సింహతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పెండెం కృష్ణ, నగేష్, సుదర్శన్, వసంత సత్యనారాయణ పిళ్లై, కుంట్ల ధర్మార్జున్, తలమల్ల హస్సేన్, తప్పెట్ల శ్రీరాములు, గోపాలకృష్ణ, శారదాదేవి, శోభారాణి, యుగంధర్, నాగయ్య, వాసుదేవ్, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : నిజాంపాలనకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీను, తాహేర్, వెంపటి సురేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి ఎంపీడీఓ తుమ్మల పవన్‌కుమార్‌తో పాటు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.నర్సింహరాజు, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, ఏపీఓ సీహెచ్.ఉపేందర్, ఈసీ నగేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతిరెడ్డి, సీఓలు బి.సుధీర్‌రెడ్డి, సంతోష, నవీన్, టీఏ యాదమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ ఉద్యమ దిక్సూచి కొండ లక్ష్మణ్‌బాపూజీ అని ఎంపీడీఓ ధార శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ మారయ్య, రవి, సూపరింటెండెంట్ ముత్తయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీఓ గుండు వెంకన్న, వైద్యాధికారి అమూల్య, జ్యోతి, మహేష్, చారి పాల్గొన్నారు.

తిరుమలగిరి: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో..

తిరుమలగిరి క్రాస్‌రోడ్డులో బీసీ సంక్షేమ సంఘం, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, కొత్తగట్టు మల్లయ్య, దుస్సా రామ్మూర్తి, సోమేష్, చంద్రమౌళి, సోమనారాయణ, రాములు, వెంకన్న పాల్గొన్నారు.

బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీడీఓ సునీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ జయంతిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తునికి సాయిలు, రవి, వెంకటేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో లక్ష్మణ్ బాపూజీ జయంతిలో పాల్గొన్న నాయకులు



నాగారం : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది



నూతనకల్ : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సునీత, సిబ్బంది



సూర్యాపేట : నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు



అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది



మద్దిరాల : లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి



తుంగతుర్తిలో లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



సీహెచ్ రవీందర్



కె వెంకటయ్య

తిరుమలగిరి : పట్టణంలో టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా సీహెచ్.రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కె.వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా జానయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా పి.నాగమ్మ, కోశాధికారిగా ఎస్‌కె.రహీమ్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్‌గా ఆర్.యాదయ్య, జిల్లా ప్రతినిధులుగా డి.శ్రీనివాసాచారి, డి.ఎల్లయ్య ఎన్నికయ్యారు. సమావేశంలో సీహెచ్.సోమయ్య, బి.నాగయ్య, నాగార్జున, ఎస్‌కె.రవి, రవీందర్ పాల్గొన్నారు.

ప్రజలను భయబ్రాంతులకు గురిచేయొద్దు

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని సద్దలచెరువు పరిసరాల్లోని ప్రజలను హైడ్రా పేరుతో భయబ్రాంతులకు గురిచేయొద్దని, మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయమనం పాటించి ముందుకు వెళ్లాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పట్టణంలో కొందరు సృష్టిస్తున్న పుకార్లు, కొందరు అధికారుల అత్యుత్సాహం ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయన్నారు. చెరువుల ఆక్రమణలపై శాస్త్రీయ పరిశీలన నివేదికలు తయారు చేసి వాటికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కోరారు.

ముగిసిన శిక్షణ తరగతులు



శిక్షణ పొందిన అర్చకులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురంలో గల అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో పదిరోజులుగా గ్రామీణ అర్చకులకు నిర్వహించిన శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ధర్మజాగరణ సమితి ప్రతినిధులు శిక్షణ పొందిన అర్చకులకు ధ్రువపత్రాలు, షీల్డులు అందజేశారు. శిక్షణ పొందిన అర్చకులు గ్రామ దేవాలయాల్లో నిత్యం పూజలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు జనార్దన్‌స్వామి, ధర్మజాగరణ సమితి ప్రతినిధులు బంటు శ్రీనివాస్, నర్సానాయక్, క్షేత్ర నిర్వాహకుడు గణపురం నరేష్, అర్చకులు వికాస్‌పాండే, అంకిత్‌పాండే, శ్రీరామ్‌పాండే, శిక్షణ పొందిన అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో శుక్రవారం మిషన్ భగీరథ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అందెపల్లి రమేష్, కార్యదర్శిగా బత్తుల హరికృష్ణ, ఉపాధ్యక్షుడిగా పగిళ్ల నాగరాజు, సహాయ కార్యదర్శి గంటా రామకృష్ణ, మరికొంత మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మొగుళ్ల గోపాల్, రచ్చ రాము, ఉప్పలయ్య ఉన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి



మోడల్‌స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నాగారం : తెలంగాణ మోడల్‌స్కూళ్లలో పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయ ఖాళీల స్థానంలో సీనియారిటీ ప్రకారం అవర్లీబేస్‌డ్ టీచర్లను నియమించాలని అవర్లీబేస్‌డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డబోయిన నాగరాజు అన్నారు. ఈ విషయమై శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. 10సంవత్సరాలుగా మోడల్‌స్కూల్‌లలో విద్యాబోధన చేస్తున్నందుకు 2008 డీఎస్సీ సంబంధించిన అభ్యర్థుల లాగా అవర్లీబేసిక్ టీచర్లను కూడా కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా గుర్తించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అవర్లీబేసిక్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోహర్, రవీందర్, రాజకుమారి, లావణ్య, గజానందం, సురేష్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి



సభ్యత్వాలు నమోదు చేయిస్తున్న కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు అనురాధ

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ మహిళా డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి, జిల్లాను ముందు వరుసలో ఉంచాలని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ మహిళా కమిటీ అధ్యక్షురాలు అల్కలాంబ, రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం వారదిగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, స్వాతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



పోషణ్ అభియాన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా సంక్షేమాధికారి నరసింహారావు

ఆత్మకూర్ (ఎస్) : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా సంక్షేమాధికారి నరసింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పిల్లలు, గర్భిణులు, బాలింతల కోసం పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీ సెంటర్లలో నమోదైన లబ్ధిదారులకు అందించాలని సిబ్బందిని కోరారు. ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ శ్రీవాణి, ఏసీడీపీఓ సాయి గీత, ఎంఈఓ ధారాసింగ్, సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, మధులత, సునీత, చైతన్య, జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, అనిత, అరుణ, చంద్రమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' కరపత్రాల విడుదల



నూతనకల్ : కరపత్రాలు విడుదల చేస్తున్న ఔవుట్‌సోర్సింగ్ సిబ్బంది

నూతనకల్ : కస్తూరిబా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 30న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. శుక్రవారం మండల పరిధిలోని గుండ్లసింగారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. నాన్‌టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలను రూ.26వేలకు పెంచాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔవుట్‌సోర్సింగ్ వ్యవస్థను పెంచి పోషిస్తూ తక్కువ వేతనాలతో ఎక్కువ శ్రమను దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నాన్‌టీచింగ్ వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతో పాటు కాంట్రాక్ట్, ఔవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి, లలిత, సునంద, మంజులమ్మ, కవిత, ప్రమీల, మల్లికాంబ పాల్గొన్నారు.

కేజీబీవీ వర్కర్లకు వేతనాలు పెంచాలి

అర్వపల్లి : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే నాన్‌టీచింగ్ వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు అన్నారు. కేజీబీవీ వర్కర్ల వేతనాలు పెంచాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం అర్వపల్లిలోని కేజీబీవీలో కరపత్రాలను విడుదల చేశారు. కాంట్రాక్ట్, ఔవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు యల్లమ్మ, గౌరమ్మ, కళమ్మ, సుశీల, సునీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవపై కళాకారుల అవగాహన



తిరుమలగిరి : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చాగంటి అనసూయ

తిరుమలగిరి : మున్సిపాలిటీలో పరిధిలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై పురపాలక శాఖ, ఫౌండేషన్ ఎన్‌జీఓ సంయుక్తంగా కళాజాత ఆధ్వర్యంలో ప్రజలకు కళాకారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చాగంటి అనసూయ పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం కళాకారులు తమ ఆట, పాటలతో ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయాలని అవగాహన కల్పించారు. అదే విధంగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో పురపాలక సంఘం, కమిషనర్ బుచ్చిబాబు, మేనేజర్, జూనియర్ అసిస్టెంట్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, మెప్మా సిబ్బంది పురపాలక సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అర్వపల్లి : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ కోరారు. మండల పరిధిలోని కోడూరు గ్రామంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వీధులను శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్, దోమల మందును పాగింగ్ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫర్హాన, ఫీల్డ్‌అసిస్టెంట్ సుజాత, అంగన్‌వాడీ టీచర్ రమణ, నాగమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

తిరుమలగిరి : నిజామాబాద్ జిల్లా నుంచి సూర్యాపేట జిల్లాకు వచ్చిన వీఆర్‌ఏలను వారి సొంత జిల్లాలకు పంపించాలని వీఆర్‌ఏలు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్‌కు స్థానిక కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం జీఓ నం 81, 85 ప్రకారం వీఆర్‌ఏలను 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇతర జిల్లాలకు బదిలీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీఆర్‌ఏలను సొంత జిల్లాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో వి.వినోద్‌కుమార్, ఈ.చందు, ఈ.అజయ్ పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

అర్వపల్లి : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన వి.శ్రవ్య వక్తృత్వ పోటీల్లో ప్రథమ, జి.చరణ్ వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించారు. దీంతో వారిని కలెక్టర్, డీఈఓ అభినందించి షీల్డ్‌లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు, పీడీ పి.మల్లేష్, ఉపాధ్యాయులు కోటమర్తి వీరన్న, నాగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలి



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్

చివ్వెంల : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బి.చందుపట్ల ప్రాథమిక పాఠశాలలో సూర్యాపేట లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ నూకల సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రిజినల్ చైర్మన్ గుడిపుడి వెంకటేశ్వర్‌రావు, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సభలను విజయవంతం చేయాలి

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 29, 30తేదీల్లో జరిగే టీఎస్ యూటీఎఫ్ జిల్లా 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకి శీనయ్య, నోముల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడారు. మహాసభల్లో విద్యారంగానికి సంబంధించి వివిధ అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. సభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి



అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో సభ్యత్వాలు ఇస్తున్న తపస్ నాయకులు

అర్వపల్లి : ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో టీపీయూఎస్ సభ్యత్వ నమోదు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు కార్తీక్‌రెడ్డి, పాపిరెడ్డి, బ్రహ్మచారి, జూలకంటి వెంకటరెడ్డి, కవిత, చంద్రకళ, విఘ్నేశ్వరి, కృష్ణవేణి, శేఖర్, సూర్య పాల్గొన్నారు.

టీపీయూఎస్ సభ్యత్వ నమోదు

తుంగతుర్తి : మండలంలోని అన్నారం, తుంగతుర్తి, వెంపటి, గొట్టిపర్తి పాఠశాలల్లో శుక్రవారం టీపీయూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేశ్ పాల్గొని మాట్లాడారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నత పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులతో పాటు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు కల్పించేలా జీఓ విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కార్తీక్‌రెడ్డి, పాపిరెడ్డి, బ్రహ్మాచారి, జూలకంటి వెంకటరెడ్డి, కవిత, చంద్రకళ, విఘ్నేశ్వరి, కృష్ణవేణి, శేఖర్, రామనర్సమ్మ, రవికుమార్, మాధవి , హరీష్, భాస్కర్ పాల్గొన్నారు.

ఇల్లు ఖాళీ చేయాలని గ్రామస్తుల ధర్నా



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

నూతనకల్ : ఇల్లు ఖాళీ చేయాలని ఇంటి యజమాని తరపున గ్రామస్తులు ధర్నాకు దిగారు. ఈ సంఘటన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బిక్కుమళ్ల గ్రామానికి చెందిన కారింగుల దావిద్ అతడి గ్రామంలో చిన్నతగాదాతో తన అత్తగారి ఊరైన మిర్యాలకు వలసవచ్చాడు. ఈ నేపథ్యంలో దావిద్ గ్రామంలో నివాసం ఉండడానికి ఖాళీగా ఉన్న ఇంటి కోసం ఆరా తీశాడు. గ్రామంలో ఖాళీగా ఉన్న భర్తయ్య ఇంటిని అతడి కుమారులు కొంతమంది గ్రామస్తుల సమక్షంలో దావిద్ విద్యుత్ బిల్లు చెల్లించి నివాసం ఉండే విధంగా ఒప్పందం కుదుర్చుకుని అప్పగించారు. ఇటీవల ఇల్లు ఖాళీ చేయాలని భర్తయ్య కుమారుడు మల్లిక్‌యాదవ్ అడగడంతో ఇల్లు నాదే ఖాళీ చేయను నాకు డబ్బులు చెల్లించాలని దావిద్ దబాయించాడు. దీంతో ఇంటి యజమాని మల్లిక్‌యాదవ్ గ్రామస్తులకు విషయాన్ని తెలిపాడు. దీంతో గ్రామస్తులు మూకుమ్మడిగా వచ్చి ఇల్లు ఖాళీ చేయాలని ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేంద్రనాథ్‌లు గ్రామానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పి దావిద్‌తో ఇంటిని ఖాళీ చేయించి మల్లిక్‌యాదవ్‌కు అప్పగించారు. దీంతో వారు ధర్నాను విరమించారు.

పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్ : హైడ్రా పేరుతో ఇళ్లు కోల్పోతున్న నిరుపేదలకు ముందుగా పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల పరిధిలోని అనాజీపురం, దోసపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను, చెరువు స్థలాలను, నాలాలను ఆక్రమించిన పెద్దల భవనాలను కూల్చివేయడం తప్పు కాదని, అదే సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పరిధిలో ఉన్న అక్రమ ఆస్తుల పేరుతో ఇళ్లకు మార్క్‌పెట్టి నోటీసులు ఇవ్వడంతో నిరుపేదలు భయబ్రాంతులకు గురవుతున్నారని ఇప్పటికే సూర్యాపేట పట్టణంలో 1600ఇళ్లకు మార్క్ పెట్టారని అన్నారు. అనంతరం సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, లక్కపాక ముత్తయ్య, వీరబోయిన రవి, కొండేటి రాములు, భోగరాజు శ్రీకాంత్, లక్ష్మయ్య, సోమయ్య, కృష్ణయ్య, లింగయ్య, వెంకన్న, తిరుపతమ్మ, జానకమ్మ, వెంకన్న పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే సమస్యల పరిష్కారం

నూతనకల్ : దేశంలో కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకెపల్లిలో నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో కార్యదర్శిగా చూడి మధుసూదన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, బత్తుల జనార్దన్, దూదిగాం శ్రీరంగం, పాల్వాయి గోపాల్, వీరస్వామి, వెంకటయ్య, రామస్వామి పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి

భానుపురి (సూర్యాపేట) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం వన్‌టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులో జరిగిన పార్టీశాఖ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. అనంతరం పార్టీ 8వ వార్డు శాఖ కార్యదర్శిగా టేకుల సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మరిపెల్లి వెంకన్న, గోరుగంటి రమేష్, రేణుక, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.